ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ మార్చి 25-వ తేదీ, ఆదివారము

రాష్ట్రదురభిమానము - రాజ్యాంగసూత్రములు

రచన: శ్రీ ఎం. వి. రమణరావు

భారతదేశంలో జాతీయభావం సంపాదించుట అత్యావశ్యకమని మన నాయకులు జాతీయపోరాటం ప్రారంభించినప్పటినుండి గమనించే ఉన్నారు. అందుకనే మహాత్మా గాంధీగారు, కాంగ్రెసు సంస్థకు నాయకులై నడిపించుట మొదలు పెట్టినప్పుడు, ప్రజలలో జాతీయాభిమానాన్ని రేకెత్తించి, భారతదేశమంతా ఒక్కటే, అందున్న ప్రజలంతా ఒక్కటే, అనే భావానికి ప్రధాన చిహ్నముగా, ఒక జాతీయభాష కావాలని, అందుకు హిందీ అనుకూలమని, హిందీభాషను జాతీయభాషగా అందరు ప్రజలు అవశ్యం నేర్చుకోవాలన్నారు. హిందీ జాతీయభాషగా అందరూ నేర్చుకోవాలన్న, ప్రాంతీయ భాషలు మాట్లాడేయకూడదని కూడా వారి అభిప్రాయమే అందుకనే భాషా ప్రయుక్తంగా రాష్ట్రకాంగ్రెసు సంఘాలు ఏర్పడాయి ఇదే భాషా ప్రయుక్త పరిపాలనా రాష్ట్రాలు ఏర్పడ్డానికి, ప్రాతిపదికగా ఉంటాయనికూడా ఆలోచింపబడినది. వీనికి ముఖ్యముగా ప్రచారంచేసి, కాంగ్రెసుచేత ఆమోద ముండుటకు మూలకారకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారే 1917 వ సంవత్సరంలో ఏనీ బిసెంటుగారి అధ్యక్షతక్రింద కలకత్తాలో జరిగిన కాంగ్రెసు సమావేశంలో పట్టాభిగారు హోరాహోరీపోరాడి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పాటు కావించారు. అయితే భాషా ప్రయుక్తంగా రాష్ట్రాలు ఏర్పడినా, రాష్ట్రకాంగ్రెసు సంఘాలు ఏర్పడినా, అవి జాతీయ భావ విజృంభణకు ఆటంక హేతువులనే వాదన బయలు దేరి, కొందరు నాయకులనే వారి దృష్టి మాంద్యమునకు కారణమయింది. కాని యీ వాదనలో సారం లేదని, భాషాప్రయుక్తరాష్ట్రాలు, ప్రాంతీయ పరిపాలనా సౌకర్యం కలగ జేస్తాయని, అందు మూలంగా ప్రజలలో వృద్ధి చెందే ప్రజా స్వామ్య సిద్ధాంతం, జాతీయ భావాభివృద్ధికి తోడ్పడుతుందని, రాష్ట్ర సర్వాంగ సౌష్ఠవం, జాతీయ సర్వాంగ సౌష్ఠవానికి దారి తీయునని వేరు విధంగా పరిణమించునని, మొదట ప్రతివాదం దూరదృష్టితో పరిశీలించిన కొద్దీ దృగ్గోచర మగునని, వేరే యీ నాడు విమర్శించవ లసినంత లేదు. కాని దీనికంతకు సమాధానం లేకపోలేదు.

దీనిని ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేకమంది కొన్ని, పైకి భాషా ప్రయుక్తంగా కనపడినా, పూర్తిగా భాషాప్రయుక్తం పోవుట దేశమంతా భాషా ప్రయుక్తం విభజింపకుండా కొన్ని చోట్ల అలాచేయుట, ఆ రాష్ట్రాలే యీనాటికీ వుండిపోవుట, రాష్ట్ర దురభిమానం, భాషా సామ్రాజ్య తత్వానికి ప్రతీకగా కనపడినా, రాష్ట్రాలని ఉదాహరణంగా ఎత్తి చూపి భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని వ్యతిరేక వాదనను ప్రచురం చేస్తున్నారు కొందరు నాయకులు. అలాగ రాష్ట్ర దురభిమానం, భాషకు సంబంధించిన సామ్రాజ్యతత్వం ఎలా నాటికి, ముఖ్యంగా రెండు రాష్ట్రాలలో ప్రజ్వరిల్లుట కోచునియం. జనవరి 26, 1950, తేదీని అమలులోనికి వచ్చిన కొత్త రాజ్యాంగ చట్టం యొక్క ఉద్దేశం, ఆదేశాలు, రాష్ట్రాలు అమలులోనికి తీసుకొనివచ్చినట్టయిన, దేశంలో జాతీయ భావం అభివృద్ధి నొందుతుంది. భారతదేశమంతా ఒక్కటే, అందున్న ప్రజలకు, జాతి, మత, విభేదనులు లేకుండా, వారి పుట్టినస్థలం ఏదైనప్పటికి (భారతదేశంలో) సమానమైన హక్కులున్నాయి, అనే విషయం జాతీయైక్యతకు మూలాధారం. కాని బీహారురాష్ట్రంలో, మద్రాసులో, ఒరిస్సాలో రాష్ట్రప్రభుత్వాలు, కొత్తరాజ్యాంగ చట్టంలో భారతీయ పౌరులకు యివ్వబడిన ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నట్లు తెలియవస్తుంది. అంటే, యీ రాష్ట్రాలలోనూ, యింకా యితర రాష్ట్రాలలో కూడా పాతుకొని పోయిన రాష్ట్రాభిమానం యింకా సడలలేదన్నమాట. ముఖ్యంగా ఒరిస్సారాష్ట్రంలో రాజ్యాంగచట్టానికి వ్యతిరేకంగా పౌరహక్కుల విషయమై అమలులో యీ నాటికి ఉన్న నిబంధనలు గూర్చి యీ వ్యాసంలో వివరించదలచాను.

* * *

పూర్వం, బ్రిటిషు ప్రభుత్వం పరిపాలిస్తున్న కాలంలో, ప్రతిరాష్ట్రం కూడా, దామాషాలు నిబంధనల నమలుపరచి, రాష్ట్రీతరుల వలసను నిర్బంధించి, రాష్ట్రీయ తత్వాన్ని అసహ్యకరమైన స్వరూపం దాల్చజేశారు. బరంపురం ఆంధ్రులమీద, 23 జూన్, సెప్ 1949 లో, ఓడ్రులు ప్రదర్శించిన దౌర్జన్యమే దీనికి ప్రబలతార్కాణం. బీహార్ లోని మన్‌భూమ్ జిల్లాలో యీ రాష్ట్రీయ తత్వమే అచ్చటి బెంగాలీలు సత్యాగ్రహము పూనుటకు దారితీసినది. కాని నూతన భారతీయ రాజ్యాంగ చట్టం ప్రకారం, యీ రాష్ట్రీయ తత్వం రాతుస స్వరూపము దాల్చకుండా చేసినదని నిర్ధారణగా చెప్పవచ్చును. కొత్త రాజ్యాంగ చట్టం ప్రకారం భారతదేశంలో భారతీయ పౌరసత్వమొక్కటే, యావత్తు భారత దేశంలోనూ అమలులోనికి వచ్చినది. రాష్ట్రాలు తాము స్వతంత్రించి దామాషాలు నిబంధనలను ఏర్పాటుచేసుకొని, తామొక రాష్ట్ర పౌరసత్వమనే పేరుతో ఒక రకపు పౌరులను సృష్టించుటకు, వారికిని భారతీయ పౌరులకు చట్టమెదుట భిన్నమైన హక్కులున్నాయని నిర్ణయించుట, రాజ్యాంగ చట్టానికి వ్యతిరేకము. అలాగ రాష్ట్ర పౌరసత్వాన్ని సృష్టించి, భారతీయ పౌరసత్వాన్ని గగనకుసుమంగా మార్చివేయుటకు వీలులేదు. రాజ్యాంగంలో 5 వ సూత్రం ప్రకారం, భారతదేశంలోపుట్టిన ప్రతీవ్యక్తికి, భారతీయ పౌరసత్వం అప్రయత్నంగా, 26-1-1950 నుండి సంక్రమించింది. దీనికి భిన్నంగా ఏరాష్ట్రంలోనూ యే చట్టం అమలులో ఉండడానికి వీలులేదు. కాని యీ తేది తర్వాత, అంటే క్రొత్తరాజ్యాంగం అమలులోనికి వచ్చిన తర్వాతకూడా, బీహారు, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలలో యీడామిసైలు నిబంధనలు అమలు నందున్నవి. కాని యివి కొత్త రాజ్యాంగానికి వ్యతిరేకమని బీహారు, అస్సాం ప్రభుత్వాలు గుర్తించి, ఆడామిసైలు నిబంధనలను రద్దుచేసినవి. కాని ఒరిస్సారాష్ట్రంలో మాత్రం ఆ నిబంధనలింకా అమలులోనున్నవి. ఆ నిబంధనలేవో, అవి రాజ్యాంగచట్టానికి ఎలాగ వ్యతిరేకమో, యీ క్రింద వ్రాస్తున్నాను.

ఒరిస్సాప్రభుత్వ విధానము

జనవరి 18, 1949, తేదీని ఒరిస్సా గెజెట్టులో, ఎవరికి ప్రభుత్వోద్యోగాలు, యివ్వబడునో, ఎవరికి ప్రభుత్వ విద్యాసంస్థలలోగాని, ప్రభుత్వసహాయంపొందే విద్యాసంస్థలలో గాని, ప్రవేశానికి అర్హతఉందో, నిర్వచిస్తూ, కొన్ని నిబంధనలు ప్రకటింపబడి, అవి అమలులోనికి ఆనాటినుండి వచ్చినట్టుగా ప్రజలకు తెలియజేయబడినది. ఆ నిబంధనల ప్రకారం, "స్థిరనివాసుల" (ఒరిస్సాలోని) కే ఉద్యోగాలు, విద్యాసంస్థలలో స్థానాలు, లభించును. "స్థిరనివాసులు" అంటే ఏమిటో నిర్వచిస్తూ ఆ ప్రకటన యీలా చెప్పినది: స్థిరనివాసులంటే ఒరిస్సాలో ఉద్యోగంగాని, విద్యాసంస్థలలో స్థానములు గాని, కోరే, అభ్యర్థిగాని, అభ్యర్థి తల్లిగాని, తండ్రిగాని 12 సంవత్సరాలు ఒరిస్సాలో నివసించి ఉండాలి, మిడిల్ స్కూలు స్థాయి ఒరియాభాషలో ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష ప్యాసవాలి. రాజ్యాంగంలో అయిదవ (5) సూత్రం ప్రకారం ఒక్కటే భారతీయ పౌరత్వం దేశంలో వుంటే యీలాంటి నిబంధన ప్రకారం ఒరిస్సా ప్రభుత్వం, మరొక పౌరత్వం (Citizenship) సృష్టించిందన్నమాట. 1949, జనవరి18 న ప్యాసు చేసిన యీ నిబంధనలను 26-1-1950 తో అమలులోనికి వచ్చిన రాజ్యాంగ చట్టానికి వ్యతిరేకం గనక, రద్దుచేసినజరుగు, ఆ నిబంధనలే 5-1-1951 తేదీని ప్రకటించిన ఒరిస్సా గెజెట్టులో పునరుద్భవిత మయినవి. అంటే కొత్త రాజ్యాంగం అమలులోనికి వచ్చుటకు సంవత్సరం క్రిందట అమలులోనికి వచ్చిన, నిబంధనలు, కొత్త రాజ్యాంగానికి వ్యతిరేకమయినా, కొత్త రాజ్యాంగం అమలులోనికి వచ్చిన సంవత్సరం తర్వాతకూడా అమలు జరుపుచున్నామని ఒరిస్సా ప్రభుత్వ మన్నదంటే, యీ ప్రభుత్వం రాజ్యాంగ చట్టాన్ని ఎంతగా గౌరవిస్తుందో సుబోధక మవుతుంది.

రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు

రాజ్యాంగంలోని 16 (1) వ సూత్రం ప్రకారం, ప్రభుత్వం క్రిందనుండే ఉద్యోగాల విషయంలో అందరు భారతీయ పౌరులకు సమానమైన అవకాశ ముండవలెను. ప్రభుత్వం అంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రీయ ప్రభుత్వం, రెండిటికి అన్వయిస్తుంది. 16 (2) వ సూత్రం ప్రకారం, ప్రభుత్వం క్రిందనుండే ఉద్యోగాల విషయంలో మతం, జాతి, కులం, లింగం, వంశం, జన్మస్థలం, నివాస స్థలం, యిందులో ఏ ఒక్క కారణం వల్లనైనా, ఒక భారతీయ పౌరునకు, మరొక పౌరునకు మధ్య భేదము పాటించ బడకూడదు, 16 (3), 35 సూత్రాల ప్రకారం ఏ ఉద్యోగం విషయంలోగాని, ఏరాష్ట్ర ప్రభుత్వంగాని నివాస యోగ్యతను గూర్చి ఏ నిబంధనా చేయకూడదు. అట్టి నిబంధన నేదైనా పార్లమెంటు మాత్రమే చేయగలదు. రాష్ట్ర శాసనసభ, రాష్ట్ర ప్రభుత్వం అట్టి శాసనాలను చేయరాదు. అందుచేత ఒరిస్సా ప్రభుత్వం 12 ఏళ్ల నివాసం నిర్ణయిస్తూ చేసిన నిబంధన రాజ్యాంగానికి వ్యతిరేకం. రాజ్యాంగంలో 18 వ సూత్రం చూస్తే, ప్రాథమిక హక్కుల భాగంలోని (8 వ అధ్యాయం) ఏసూత్రానికి గాని వ్యతిరేకంగా ఉన్న, ఏరాష్ట్ర ప్రభుత్వచట్టం, శాసనం, నిబంధన మొదలైనవన్నియు రాజ్యాంగం అమలులోనికి వచ్చిన క్షణంనుండి రద్దయినట్టే భావింపబడాలని, ఉంది. కాని ఒరిస్సా ప్రభుత్వం, యీనిబంధనలనే యిదివరకూ అమలు జరుపుతూండటం ఆశ్చర్యంగా ఉంది. అసలు రాజ్యాంగ చట్టంలో 7 వ షెడ్యూలు, యూనియన్ పరిపాలనాంశాలు అనే శీర్షిక క్రింద 17 వ అంశం, పౌరసత్వం, అని ఉన్నది. అంటే పౌరసత్వాన్ని గూర్చిన ఏనిబంధన గాని కేంద్ర ప్రభుత్వం చేయవలసిందే గాని, రాష్ట్రప్రభుత్వం చేయటకు వీలు లేదు. అలాంటప్పుడు ఒరిస్సా పౌరునకు 12 సంవత్సరాల స్థిరనివాస యోగ్యతను నిర్ణయించుటకు, యీ ఒరిస్సా ప్రభుత్వానికి, హక్కు ఏలాగేర్పడుతుంది?

ఈ నిబంధనలను ఎలాగు ఒరిస్సా ప్రభుత్వం యీ నాటికి అమలు జరుపుతుందో, గమనించవలసిన విషయం. జనవరి, 2, 1951; తేదీని, ఒరిస్సా గెజెటులో, ఒరిస్సా ఎడ్మిన్‌స్ట్రేటివు సర్వీసు నిబంధనలు ప్రకటింపబడ్డాయి. ఈ నిబంధనలను ఒరిస్సా గవర్నరు గారు, రాజ్యాంగంలోని 309 సూత్రంక్రింద, నిర్ణయించినట్లు తెలియజేయబడినది. ఈ సూత్రం ప్రకారం, రాజ్యాంగంలోని సూత్రాలకు వ్యతిరేకంగా లేకుండా, రాష్ట్రీయ ఉద్యోగ నిబంధనలను నిర్ణయించుకోవచ్చును. కాని యీ నిబంధనలలో 5 వ నిబంధన "నివాసము" అనే శీర్షికక్రింద "స్థిరనివాసులు" అనేవారి నిర్వచనను మానుకోవలసినదని హెచ్చరిక.



ఈ 18 న విజయవాడలో జరిగిన ఆంధ్రదేశ ఛీమా ఏజెంట్ల మహాసభ.

పాటించి, దానిప్రకారం ఒక ప్రమాణ పత్రాన్ని సంతకంచేసి యివ్వవలెను. ఇది రాజ్యాంగంలోని 16 వ సూత్రానికి వ్యతిరేకమని పైన చెప్పియున్నాను. అందుచేత 309 వ సూత్రప్రకారం ఏర్పాటుచేసిన నిబంధనలు రాజ్యాంగచట్టంలోని ఆదేశాన్ని అతిక్రమిస్తున్నాయి. కాబట్టి అవి అశాస్త్రీయములని చెప్పవలసి ఉన్నది. 309 వ సూత్రంప్రకారం రాష్ట్రీయ ప్రభుత్వాలు తమక్రిందను ఏర్పాటుచేసే ఉద్యోగాలకు యోగ్యతలను, విద్యకు సంబంధించినవి, నిర్ణయించవచ్చును; ఆ ఉద్యోగాలకు వారిచ్చే జీతములు నిర్ణయించవచ్చును; అంతేగాని వారి నివాస పరిమితిని నిర్దేశించుటకుగాని, వారి భాషా పరిజ్ఞానం నిర్దేశించుటకుగాని వీలులేదు. అట్లు చేయుటవలన రాజ్యాంగంలో పౌరులకు నిర్దేశింపబడిన ప్రాథమిక హక్కులను సంకుచితపరచినట్టవుతుంది. ఇది 309 వ సూత్రానికే వ్యతిరేకం. అలా వ్యతిరేకంగా ఉన్న పద్ధతిని ఉద్యోగనిబంధనలు నిర్ణయించుటకు రాష్ట్రీయ ప్రభుత్వానికి వీలులేదు.

ఈ విధంగా ఒరిస్సా ప్రభుత్వం రాజ్యాంగంలో నిర్ణయింపబడిన సూత్రాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నది. దీనికి రెండు విధాలయిన నివారణోపాయాలున్నాయి. రాజ్యాంగచట్టం ప్రకారంగా. రాజ్యాంగ చట్టం 365 వ సూత్రం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించినట్టయితే యూనియన్ ప్రభుత్వం యొక్క విధ్యుక్తధర్మం ఏమంటే, అట్టి రాష్ట్రప్రభుత్వాలు రాజ్యాంగచట్టసూత్రాలకనుగుణంగా నడచేటట్టు చూచుట లేకపోతే మరో విధంగా రాష్ట్రప్రభుత్వాల వ్యతిరేక ప్రవర్తనను అరికట్టవచ్చు. రాజ్యాంగ చట్టం యొక్క 32 వ సూత్రం ప్రకారం, ప్రాథమిక హక్కులరక్షణకొరకు సుప్రీం కోర్టులో దావా వేయవచ్చు. ఈరెండు అవసరం లేకుండా ఒరిస్సా ప్రభుత్వం తనంతతాను తప్పును తాను గుర్తించి తన నిబంధనలలో సవరణ చేసికొనవచ్చు. ఒరిస్సా ప్రభుత్వం తానొక స్వతంత్ర ప్రభుత్వమని భావించుట పొరబాటు. రాజ్యాంగ చట్టం క్రిందనే యీ రాష్ట్రాల జీవితాలు. రాష్ట్ర దురభిమానంతో, భాషా సామ్రాజ్య తత్వ ప్రేరితులై, పరిపాలకులు ప్రవర్తించుట గర్హ్యం. దేశంలో యీనాడు రాష్ట్రాలు ఉన్నాయంటే, పరిపాలనా సౌకర్యానికి ఏర్పడినవే అని. వానికి, స్వపరిపాలనాధికారం చాలా పరిమితంగా ఉన్నది. ఈ విషయం రాష్ట్రపరిపాలకులు గుర్తించి, రాజ్యాంగ చట్టం జాతీయతా భావాలను పెంపొందించుటే ప్రధానాశయంగా గలిగి ఉన్నదని తెలిసికొని, తమ అధికారం కేంద్ర ప్రభుత్వాధికారానికి లొంగి ఉండాలని గ్రహించి, తమ సంకుచితాభిప్రాయాలను మానుకోవలసినదని హెచ్చరిక.



అఖిలభారత వైజానిక మహాసభలో ప్రధాని నెహ్రూప్రసంగం



విజయవాడలో అనంతపద్మనాభుడు ఒంటిమడ్డట్లుగా నియమింపబడిన ప్రసుద్ధులకు పాదుకలు పంచు.

ఆర్యుల అనాది దేశమేది?

శ్రీ బి. ఎన్. శర్మ

భారతదేశాన్ని 'ఆర్యావర్తం' అనడం ఉంది. అనగా యీ దేశం ఆర్యులలో అవతరితమై యున్నదన్నమాట. 'ఆర్యావర్త' శబ్దానికి, యిదితప్ప, దేశంఅనే అర్థం కలుగవీల్లేదు. దీనిలోని 'ఆవర్త' శబ్దం దేశవాచకమనడానికి అంతకూ వీల్లేదు. ప్రాచీనకాలంలో, ఆర్యులు వొకానొక దేశంనుండి యీ భారతదేశానికివచ్చి, దీన్ని ఆవరించు కొన్నట్లు తేలుతూన్నది. అంటే యీ భారతదేశం ఆర్యులకే ఆదిదేశం కాదని స్పష్టపడడం చూస్తూన్నాం.

తెలిశినంతవరకు ఆర్యులు మొదట్లో పంజాబు, సింధుతటప్రదేశాన నివసించారు. ఆ తర్వాత గంగా, యమునా తటప్రదేశాలు వారి నివాసములయ్యాయి. అందుకే, ఆర్యావర్తః పుణ్యభూమిః మధ్య వింధ్య హిమాలయోః' అనటం విందనుకుంటాను.

ఇందులో యీ ఆర్యావర్తనామం కేవలం ఉత్తరప్రాంతానికే వ్యవహరింపబడింది. దీన్ని బట్టే గామాలి మన రిపబ్లిక్ ప్రభుత్వం తిరిగి ఆ ప్రదేశాన్ని 'ఉత్తర ప్రదేశం' అంటూన్నది. దేశచిత్రంలో సహితం ఆ భాగమే హిమాలయం, వింధ్యాచలం మధ్యలో వుంది. అందుకే అదే ఆర్యావర్తం. ఐతే దీనిలో నేపాలు పశ్చిమభాగంకూడా సమ్మిళితమై ఉందనడం సత్యమే.

సింధునదీతటం, పంచనదుల ప్రదేశాల్లోని ఆర్యులే ప్రాచీనార్యులు. ఆప్రాచీన కాలంలో తక్షశిల, కాశీనగరాల్లో జ్ఞానప్రవాహం బాగా పూళి పారినట్టు శాస్త్రజాతకాల్లో ఉంది. పెషావరు-పుష్పపురం-తక్షశిల, తత్పరిసర ప్రాంతాలభాషనే విశుద్ధ భాషగాపాణిని నిర్ణయించాడు. ఆకాలంలోయిదే ఆదరణీయంగా పరిగణింపబడుటచేత ప్రాచ్యాగాల-ముఖ్యంగా మగధ మొదలగు రాజ్యాలభాష పరిహసింపబడివుంటూంది. ఈ విషయాన్ని కాస్త ఆలోచించి పరిశీలిస్తే, ఆర్యులు పశ్చిమప్రాంతాలనుండివచ్చి, సింధుతటప, పంచనదుల ప్రదేశాల్లో నివాసమేర్పరచుకొనిరా అనే ప్రబల సందేహం కలగక తప్పదు.

ఋగ్వేదయుగంలో కాబూలు-కుభ-సహితము ఆర్యభూమిగానే వ్యవహరింపబడి ఉన్నది.

దికేళపేర్లని విచారించిచూస్తే అవికూడా యీ సందేహాన్నే మరింత స్పష్టపరుస్తూంటూన్నవి. ఆర్యుల్లో వొకానొక శాఖ నూర్యునివైపు వెళ్లింది. తాము వెళ్లుచుండిన దికేళను, ఆ తెగవారు, ముందరిదికే లేక పూర్వదికే అన్నారు. 'పూర్వ' శబ్దానికి—ముందుకి—భూతభవిష్యత్సూచక అర్థాలు వాడుకలో వుంటున్నాయి. జర్మనిభాషలో యీ పూర్వదికేను మోర్గన్‌ల్యాండ్ (అంటే మొట్టమొదలు సూర్యుడు ఉదయించే ప్రాంతం) అంటారు.

ఈ దికేను పూర్వదికే అనడానికి మరొకహేతువు కూడా ఉన్నట్టూన్నది. భారతదేశానికి తరలిన ఆర్యజాతి తెగ సూర్యోదయం వైపు గమనం యేర్పరచుకోవడం చేత యీ దికేకు 'పూర్వదికే' పేరు కలిగి ఉండడం సహజం, కుడిచేతి దికేను 'దక్షిణ దికే' అని వెనక దికేను అనగా వదలిన దికేను, 'పశ్చిమదికే' అన్నారు. భారత దేశంలోని ఉత్తర పర్వతశ్రేణులలోని భాషల్లో 'పశ్చిమ' శబ్దం యింకాప్రాకృత రూపంలో వాభ్నిన్గనే ఉంది. దాని అర్థం వెనక వదలబడిన.

ఈ దికేల పేర్లనిపట్టి చూచినా ఆర్యులు పశ్చిమమన్నుండే వచ్చినట్లు మరింత అనుమానకలుగుతూంటూన్నది.

ఈ అనుమానాలకి మరికొన్ని హేతువులు సబబుగానే గోచరిస్తూన్నాయి. 'సప్తసింధు' సిద్ధాంతం-అంటే ఆర్యుల ఆదిదేశం సప్తసింధువే అనే నిర్ణయం-కూడా యీ సందర్భంలో పరిశీలించ తగిందను కుంటాను.

కాశ్మీరు ప్రాచీన నామం 'కశ్యపనీరు'. ఇది నిర్వివాదాంశమైనది. దీనికి అర్థం 'కశ్యపుని సాగరం', వొకానొకాలంలో కశ్యపఋషి కాశ్మీరంలోని సాగరతటంపై ఆశ్రమం యేర్పరచుకొని ఉండి వుండెనేమో! ఈ నాటి డమ్‌కిఉలర్ సరోవరంలు ఆ నాటి సాగర అవశేషాలై యున్నవేమో!! బ్రహ్మకొడుకు కశ్యపుడు, అతని కొడుకు కశ్యపుడు అక్కడే వుండిరంటే ఆశ్చర్యం అనవసరం అనుకుంటాను.

ఇది ఆది సృష్టి యొక్క చాలా పురాతన విషయమైనప్పుడు ఉండి తప్పదు. పూర్వకాలంలో యీ కశ్యపులు ప్రభోత్పాదనార్థం కాశ్మీరులో వుండిరనే పౌరాణిక భావం అభాసమాత్రాన్నదని. ఇది కాశ్మీర సంబంధంలోను దంతకథ. ఒకప్పుడీ కథ ప్రాచీనార్యుల్లో ప్రచలితమై ఉంటేవుండేను.

కాశ్మీరంలోని 'మీర్' శబ్దానికి సాగరం అనే అర్థం ఔతూన్నప్పుడు యీ 'మీర్' శబ్దం సంస్కృతభాషలో కనపడడంలేదు. సంస్కృత దిగ్దంతులు దీని మూలాన్ని చూపెట్టి అనుమానాన్ని తొలగించాలి.

ఇంగ్లీషుభాషలో యీ శబ్దం యీనాడు సహితం, 'మెరిన్' మరి 'మెరిటైం' లో స్పష్టంగా కనపడుతూన్నది. ఫ్రెంచి భాషలోని 'మర్' శబ్దానికి సాగరం అనే అర్థం వుంటూన్నది. ఇటలీభాషలో సముద్రాన్ని 'మారే' అంటారు. రష్యాభాషలో దీనికి 'మారా' పేరుపెట్టారు. వీటి అన్నిటినిచూస్తే యీ శబ్దం భారతీయ ఆర్యభాషల్లో విలుప్తమైనను, యూరపీయ ఆర్యభాషల్లో యింకా యీనాడు వాడుకలో ఉన్నట్టు గోచరిస్తూన్నవి. ఐతే, ఆర్యులు ఆగమన మప్పుడు యీ శబ్దం భారతదేశానికి అవలి నుండే వచ్చినట్టు బలవత్తరమైన అనుమానం కలగడానికి హేతువౌతూన్నది.

'ధోరో' అనేయింకా మహాశబ్దం యీ విధంగానేవుంది. హిమాలయంకిందిభాగాల్లో వుంటూన్నవారు గేదెదుడ్డెకు, చిన్న ఆవుకోడెదూడకు యీ శబ్దాన్నే వాడుతూన్నారు. దీని సంస్కృతులుమూలం ఏమైవుంటూందో!

లాటిన్ భాషలోదీనికి 'బొరెస్' శబ్దం కనబడుతూన్నది. ఇదిమారే టోరెస్ అయింది యీ నాటి భాషల్లో. ఇలాంటప్పుడు యీ 'ధోరో' శబ్దం ప్రాచీన భారతీయ ఆర్యభాషావశేషమని అంగీకరించాలి సిందేనా?

ఉత్తరప్రదేశ విద్యాశాఖామాత్యులైన శ్రీ సంపూర్ణానందుగారు, పరిశోధనానంతరం 'ఆర్యుల ఆదిదేశం' అనే వొక అమూల్యమైన గ్రంథాన్ని రాశారు. ఆర్యుల ఆదిదేశం 'సప్తసింధు' అని నిర్ణయించడానికి అమితమైన కృషి సలిపారు. ఐతే యీ విధంగా నిర్ణయమైన 'సింధు'నది భారతదేశంలోని సింధునదేనా అనేది చూచుకోవాలి.

ఇందువలన పరిశోధన ఫలితాలనుబట్టి చూస్తే భారతదేశంలోని సింధునది మాత్రం ఆదిసింధునది అనవీల్లేకుండా ఉంది.

క్రీస్తుకు సుమారు 2500 యేండ్లకిపూర్వం యీ నాటి టర్కీలో 'ఖత్తి' యనెడి ఆర్యులుండేవారు. ఆ రాజ్యంలో అప్పుడు సింధు అనేనది ఒకటి ఉండింది. ప్రాచ్యసంస్కృతి జర్మన్ పండితులు కొందరు దీర్ఘంగా శోధించి 'ఆము', 'సైర్' నదులతోపాటు మరిరెండు నదుల చేర్చి దానినే వారు 'సప్తసింధు'వుగా వ్యవహరించినటుల నిర్ణయించిరి.

భారతదేశానికి ప్రాచీనార్యులరాక తర్వాత, తాము వదలిన నదుల, ప్రదేశాల జ్ఞాపకార్థం, యిచ్చటి నదులపేర్లు వారికి తెలియనందున వీనికి 'సింధు' 'సప్తసింధు' లనే పేర్లుపెట్టి ఉంటారేమో! అనే సందేహం వొహటి స్వతః కలుగుతూన్నది. ఇలా సందేహించడం అసమంజసం కాదేమో!

మగురవాసులు దక్షిణభారతంలో, జావా, సుమిత్రాదీవులలో మగురపేర్లు పెట్టిన విషయాలెన్నో కనపడుతూన్నాయి. ప్రశాంత సాగరంలోని అనేక ద్వీపాలకి, కొన్నిప్రాంతాలకి శ్రీరామభక్తులు 'అయోధ్య' పేర్లు తగిలించారు.

యూరుప్ ప్రజలు, నూతన ఉపనివేశస్థావమైన అమెరికాలో, వుంటూ తమ మాతృభూమి జ్ఞాపకార్థం 'న్యూయార్కు' నిర్మించారు.

ప్రాచీనార్యులు భారతదేశానికి చేరిన తరువాతి, తమ ఆదిదేశ జ్ఞాపకార్థం, యిచ్చటి నదులపేర్లు వారికి తెలియనందున వీనికి 'సింధు' 'సప్తసింధు' లనే పేర్లుపెట్టి ఉంటారేమో! అనే సందేహం వొహటి స్వతః కలుగుతూన్నది. ఇలా సందేహించడం అసమంజసం కాదేమో!

మగురవాసులు దక్షిణభారతంలో, జావా, సుమిత్రాదీవులలో మగురపేర్లు పెట్టిన విషయాలెన్నో కనపడుతూన్నాయి. ప్రశాంత సాగరంలోని అనేక ద్వీపాలకి, కొన్నిప్రాంతాలకి శ్రీరామభక్తులు 'అయోధ్య' పేర్లు తగిలించారు.

యూరుప్ ప్రజలు, నూతన ఉపనివేశస్థావమైన అమెరికాలో, వుంటూ తమ మాతృభూమి జ్ఞాపకార్థం 'న్యూయార్కు' నిర్మించారు.

ఈ విధంగానే బ్రిటిష్ ప్రజలు అమెరికాలో 'న్యూబర్గ్' నిర్మించారు.

ప్రాచీనార్యులు భారతదేశానికి చేరిన తరువాతి, తమ ఆదిదేశ జ్ఞాపకార్థం యిచ్చటి నదులపేర్లు వారికి తెలియనందున వీనికి 'సింధు' 'సప్తసింధు' లనే పేర్లుపెట్టి ఉంటారేమో! అనే సందేహం వొహటి స్వతః కలుగుతూన్నది. ఇలా సందేహించడం అసమంజసం కాదేమో!

ఆర్యుల ఆదిదేశం 'సప్తసింధు' అని నిర్ణయించినవారు యీమధ్యన్న చారిత్రకాధారాలపై నిరాలించడం అత్యావశ్యకం.

(9-వ పేజీ చూడుడు)

చిన్నకథ:

న్యాయం

శ్రీ యడవల్లి పార్థసారథి

[illegible] గ్రామం గుండా [illegible] తార్లు, బండ్లు తెరిపిలేకుండా [illegible] వుంటాయి. పల్లెదాటి బయటపడే [illegible] తార్లు అరుస్తూనే వుంటాయి.

[illegible] రెండుమైళ్ల దూరంలో నున్న [illegible]పోయి దినమంతా కాయకష్టపడి [illegible]గినంత కష్టేలమోపు తలపై పెట్టు [illegible] తన ఏకైకపుత్రుని చంకనిడుకొని [illegible] ప్రక్కగానే అతికష్టంతో నడిచి [illegible]ది. గోపికిముద్దుముద్దుగామూడోసంవత్సరం [illegible]టుకు కొద్దిదినముల గడువు మాత్రమే [illegible]డుచుటకు అలవాటుపడ్డ ముద్దుపట్టిని [illegible]టుకు రుక్కుకు మనస్కరించదు. [illegible], బరువుగానున్న మోపుతోబాటు, [illegible]ని కూడా మోసుకు నే వస్తోంది. నాల్గు [illegible] రాలిపోయిన తరువాత నిలిచిన [illegible] యీ గోపి, రుక్కుకు అల్లారుముద్దుగా [illegible]గోటంలో ఆశ్చర్యం దేనికి!

[illegible]కు కెదురుగా ఆకాశవీధిని అందుకు[illegible], వరిగడ్డి పేర్చుకొని రెండెడ్లబండి [illegible]కొస్తోంది దాని వెనువంటనే ప్రయాణ[illegible]ల బస్సుల దుమ్ములేపుతూ దొర్లుకొస్తోంది. [illegible] తెదురుతాయి 'హారను' నొక్కకుండా [illegible]తరు బండిని తప్పుకుందామన్న ఖంగా [illegible] ప్రక్కగావచ్చి రుక్కు మీదపెట్టాడు [illegible]రు. బ్రేకులు బర్రుమన్నాయి. బుర్రలు [illegible]లు కొట్టుకున్నారు కారులో జనం. [illegible]కుతలపై మోపుదూరాన పడింది. చేతికి [illegible]లమయినగాయం అయింది. గోపి కొరు[illegible]ంద బలి! వెనుకకు లాగించాడు కారును [illegible]వరు. రుక్కు నెత్తి, నోరు మెత్తుకుంది. [illegible]క్త పుముద్దకింద నిర్జీవంగా పడివున్న పుత్రుని [illegible]మీదపడి గగ్గోలు పెట్టింది. కారులో జన[illegible]ంతా నిర్ఘాంతపోయి తెలుగుక[illegible]న్నటిబొట్టు వదలారు గుండెలవిసి. రుక్కు[illegible], బిడ్డనూ రోడ్డుప్రక్క వదిలి కారు వెళ్లి[illegible]యింది గోపి పుట్టినరోజు పండుగని కొత్త [illegible]కాక్ తేబోయిన తండ్రి, మేనమామ రా[illegible]తికియింటికివచ్చారు. నలుగురూ ఇంటిముందు [illegible]యాగటం చూచి వంకాయి గుండెలపై చేయి [illegible]వేసుకున్నాడు నాగాయికి మనోధైర్యం, అందర్ని తిప్పించుకొని లోనికిపోయి, కెల్లి[illegible] రుక్కు దుఃఖంలో దొర్లుతూ వుండటం చూచి [illegible]ర్ఘాంతపోయి, మేనల్లుడు గోపి కొరకు [illegible]డిసంతా గాలించాడు. వంకాయికి కొళ్ళా[illegible]డక, కబురువిని బయటనే కూలబడ్డాడు. [illegible] నాగాయి, కెల్లి తట్టి ఓదార్చబోయాడు. [illegible] అరక్తమయపైన చింకిపాత, మోచేతిపై తడి[illegible]